రాత్రి తొమ్మిది దాటింది.

అశోకా బార్‌లో ఒక టేబుల్ దగ్గర సోమేశ్వరరావు కెదురుగా కూర్చున్నాను.

సిగరెట్ యాష్ ట్రేలో పడేసి టేబుల్‌పై హేవర్డ్స్ విస్కీ క్వార్టర్ బాటిల్‌ని అందుకున్నాడు సోమేశ్వరరావు. గ్లాసుల్లో వంచుతూ నా కేసి చూశాడు.

నేను చిన్నగా నవ్వాను.

ఒక గ్లాసు నా ముందుకి తోసి "వ్వూ" అన్నాడు.

నా చేతిలో సిగరెట్ కాలుతూంది. దాన్ని యాష్ ట్రేలో నలిపి తిరిగి పెదాల మధ్య ఉంచి పొగ పీలుస్తూ మధ్యలో సోమేశ్వరరావు కేసి చూశాను.

సోమేశ్వరరావు గ్లాసు అందుకున్నాడు.

అతను చాలా కుర్రాడు. నైట్ కాలేజీలో బి. ఎ. చదువుతూ, పగలు బంజారా హిల్స్ రోడ్డులో ఉన్న ఒక ప్రయివేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఇంకా పెళ్ళి కాలేదు. చాలా మంది పెళ్ళి కాని అబ్బాయిల్లా వేరే అద్దె గదుల్లో ఉండకుండా వాళ్ళ మామయ్య ఇంట్లో సావాసగాడిలా ఉంటున్నాడు.



## మీరు ఉపయోగించేది

కుటుంబంలో ఎవరికి ఏ రోగం వచ్చినా కంగారు పడే పని లేదు. అయిదు రకాల ప్రఖ్యాతి వైద్యులు, ప్రతి రోగానికి, ఇంగ్లీషు, ఆయుర్వేద, హోమియో, ప్రకృతి మూలికా మందుల వివరాలు అందరికీ తెలిసేలా 'ఐదు వైద్య విధానాలు' అనే తెలుగు పుస్తకములో వ్రాశారు. అన్ని షాపుల్లో దొరికే మందులే. 427 రోగాల విముక్తి మార్గాలున్నాయి. వెల: రూ. 16 — పోస్టేజి ఖర్చులు అదనం. దేశసేవ ప్రచురణలు, 5/3 ఆర్.టి. పంజాగుట కాలనీ, హైదరాబాద్—4 కు మీకో పుస్తకం వి. పి. పోస్టు ద్వారా పంపమని వెంటనే వ్రాయండి.

Swastik



"మనీశ" బ్యూటీ సెలూన్ బొంబాయికి చెందిన శ్రీమతి డి. కాంట్రేక్టర్ ఒక గణుతికెక్కిన హెయిర్ డిజైనర్. ఆమె యిలా అంటున్నారు:

"ప్రతి స్త్రీకి ఆమె వ్యక్తిత్వంతో పాటు ఆమె జుట్టు కూడా వేరుగా ఉంటుంది. ఇహ, గ్లీమ్ శ్రేణిలో గల షాంపూలలో సరిగ్గా మీకేంకావాలో నాకు తెలుసు."



ప్రతి గ్లీమ్ షాంపూ దానిలోని ప్రత్యేక పదార్థాల మూలంగానూ, ప్రత్యేకమైన సుగంధమూలంగానూ పూర్తి ఫలితాలను ఇస్తుంది. మీ జుత్తు ఏ రకానికి చెందినది అయినా, గ్లీమ్ మూలంగా దానికో కొత్త అందం సమకూడుతుంది. దాని ఫ్రెంచి సుగంధం మిమ్మల్ని అంటిపెట్టుకునే వుంటుంది— ఎంతో పొదుపు కూడా.

గ్లీమ్ రెగ్యులర్

గ్లీమ్ ఎగ్

గ్లీమ్ టానిక్

ఇప్పుడు వీలైన 60 మి.లి. సైజులో కూడా




గ్లీమ్ షాంపూ

ప్రఖ్యాత హెయిర్ డ్రెసర్ల మెప్పు పొందినది.

Geoffrey Manners & Co. Ltd.



## ఉమేష్ యోగదర్శన్ (2 వ భాగము)

రచయిత: యోగిరాజ్ శ్రీ ఉమేష్ చంద్రజీ

ఇంగ్లీషు మరియు హిందీ ప్రతులు: వెల: రు. 30/- పోస్టేజి రు. 4/— అదనము

ఇది యోగమును గురించిన ఒక ఉత్తమ గ్రంథము. 'ప్రాణాయామం' శ్వాస నిరోధము) మనోనిగ్రహము, ఏకాగ్రత, మననం మరియు 'సమాధి' అభివ్యక్తస్థితి యొక్క వివిధ స్థాయిల వంటి విషయములనుగురించి తేటతెల్లమైన భోగట్టాను స్పష్టమైన బొమ్మలతో ఇస్తున్నది.

రచయిత యొక్క స్వానుభవం ఆధారంగా వ్రాయబడిన ఈ పుస్తకం ఎవరు కాని తమ లోని "కుండలినీశక్తి"ని ఎట్లు మేల్కొల్ప గలుగుననీ తెల్పుచున్నది. వ్రాయండి లేదా విచ్చేయండి.

శ్రీ రామతీర్థ యోగాశ్రం,

దాదర్, సెంట్రల్ రైల్వే స్టేషను సమీపమున, బొంబాయి-400 014.


సర్వేశ్వర్రావు సన్నగా పొడుగ్గా ఉంటాడు. చామనచాయ రంగులో జుట్టు భుజాల వరకూ పెంచేసుకుని సినిమా హీరోలా ఉన్నా నని మనసు లోనే అనుకుంటాడు. పాంటు, దానిమీద పుల్ షర్టు వేసుకుంటాడు. చేతికి వాళ్ళ తాతగారు పోతూ వదిలేసిన పాత గడియారం, కాళ్ళకి పంచని చెప్పులు... సర్వేశ్వర్రావుని రాత్రి కానీ, పగలు కానీ ఎప్పుడు చూసినా కనపడే రూపం అది. అయితే అతని మొహం మీద ఎప్పుడూ చిరునవ్వు ఉంటుంది.

సర్వేశ్వర్రావు నాకీమధ్యనే పరిచయం అయ్యాడు. నేను కథలు రాస్తాను. సాధారణంగా ప్రేమ కథలు రాస్తుంటాను. వయసులో ఉండే వాళ్ళకి నచ్చే కథలనా, ఆలోచించి దగ్గినీ రాస్తుండటం చేత నా కథలు చాలా మందికి నచ్చుతాయన్న సంగతి కొంత మంది నాకు చెప్పగా తెలుసు. అందుచేత కాలేజీ పిల్లల్ని, కొత్త జంటల్ని జాగ్రత్తగా గమనించ డం నా కలవాటు. నేను పంజగుట్టలో ఉండటం చేత, నేను పనిచేసే ఆఫీసుకూడా ఆ ప్రాంతా ల్లోనే ఉండటం చేత తరచుగా సెంటర్లో ఉన్న ఇరానీ కేఫ్‌లో టీ తాగి, పక్కనే పెట్రోల్ బంక్ దగ్గర బస్టాండులో నుంచోడం అలవాటు. నాకు పెళ్ళి కాలేదు. అందమైన ఆడపిల్లల్ని చూసి ఆనందించడం నా హక్కు అనుకునే పెళ్ళి కాని అబ్బాయిల్లో నేనూ ఒకణ్ణి కావటం చేత రోజులో చాలా భాగాన్ని నేనూ బస్టాండు దగ్గర గడుపుతా నన్నది నిజం. సరిగ్గా సర్వేశ్వర్రావు నాకు అక్కడ ఇరానీ కేఫ్ దగ్గరే పరిచయం అయ్యాడు. ఒక రోజు నేను టీ తాగుతుండగా నా దగ్గర కొచ్చాడు. తనని పరిచయం చేసుకుని "మీరు కథలు రాస్తారని విన్నాను" అన్నాడు.

అవు నన్నాను.

"నాకు కథలు రాసే వాళ్ళంటే ఇష్టం. రచయిత లతో పరిచయం చేసుకోవాలనీ, వాళ్ళతో స్నేహాన్ని పెంచుకోవాలనీ ఆరాట పడుతుంటాను. మీ స్నేహం నేను కోరుకోవడం మీకు అభ్యంతరమా?" అనడిగాడు.

అతని కేసి చూశాను.

కుర్రాడు చురుగ్గా కనిపించాడు. అతని దగ్గిర నా కథలకి కావలసిన మేత దొరుకుతుం దనిపించింది.

"ఐ హావ్ నో అబ్జక్షన్" అన్నాను.

'థాంక్స్' చెబుతాడని వూహించినాకు అటువంటి ప్రయత్నం చెయ్యకుండా నవ్వి వూరుకోవడం నాలో ఆసక్తిని పెంచింది.

నా కతని గుణం నచ్చింది. అది మొదలు దాదాపు రోజూ కేఫ్ లోనో, బస్టాండు లోనో, నా రూమ్‌లో లేదా ఆఫీసులో విధిగా కలుసుకోవడం పరిపాటి అయింది.

మా మధ్య స్నేహం పెరిగింది అనే చెప్పాలి. సర్వేశ్వర్రావు స్వతహాగా మంచివాడు. చేదు అలవాట్లు, పెద్ద సాహసాలు లేనివాడు. టూకీగా సర్వేశ్వర్రావుని గురించి ఇదీ నా అభిప్రాయం.

ఒక రోజు సాయంత్రం నేను బస్టాండులో నుంచోనుండగా అటుగా వస్తున్న ముస్లిం అమ్మా యిల్లో ఒక పిల్లని చూపించి "నేనా అమ్మాయిని ప్రేమిస్తున్నాను" అని చెప్పినప్పుడు సర్వేశ్వర్రావుని

గురించి నా కున్న అభిప్రాయాన్ని కొత్తగా సవరించుకోక తప్పలేదు.

నేనా పిల్ల వైపు చూశాను.

సన్నగా, పొడుగ్గా ఉంది. మనిషి మంచి రంగనే చెప్పాలి. పువ్వు లున్న పింక్ పైన గోల్డ్‌స్పాట్ కలర్ ఓణి, అదే రంగు బ్లౌజు వేసుకుంది. చెవులకి పెద్ద రింగులు, చిన్న తిలకం బొట్టు—ఎడం చేతికి స్ట్రాప్ వాచి పెట్టుకుంది. వాళ్ళు మమ్మల్ని దాటుకుని వెళ్తుంటుగా చూశాను. చూడ్డానికి నా కంటికి అందంగానే కనిపించింది. చూసీ చూడనట్లుగా ఆ పిల్ల నా కేసి చూసినట్లు వెళ్ళిపోవడం నేను గమనించాను.

"ఎవ రా అమ్మాయి?" అడిగాను.

"పేరు నళిని." చెప్పాడు పాపేశ్వరరావు.

"ఎలా తెలుసు?"

"ఓ పు ఫస్ట్ ట్రావెల్లో పరిచయం."

"నువ్వు ట్యూషన్ చెప్తుంటున్నావా?" ఆశ్చర్యంగా అడిగాను.

"అవును."

ప్రస్తుతం పాపేశ్వరరావు చేస్తున్న ఉద్యోగానికి కాని, అతను చదువుకున్న బి. ఏ. డిగ్రీకి కాని ట్యూషన్ అవసరం ఎంత మాత్రం లేదని నాకు తెలుసు. ట్యూషన్ చెప్పుకోడానికి వెళ్తున్నట్లు తెలిసినా పాపేశ్వరరావు ట్యూషన్ చెయ్యడం రాదని నాకు బాగా తెలుసు. నవ్వుకున్నాను.

"ఎక్కడ చదువుతోంది?"

"పాలిటెక్నిక్ కాలేజి..." చెప్పాడు.

"ఎక్కడుంటారు వాళ్ళు?"

"బర్మా మహల్ హోటల్ పక్క సందులో."

ఆ అమ్మాయి గురించిన చాలా విషయాలు అతను సేకరించినట్లు నాకు తెలిసి పోయింది.

"నళిని నిన్ను ప్రేమిస్తున్నాదా?" అడిగాను.

"తెలీదు."

నేను పాపేశ్వరరావు కేసి చూశాను.

"నువ్వు ఆమెని ప్రేమిస్తున్నట్టు నళినికి తెలుసా?"

"లేదు, నాకు తెలీదు."

పాపేశ్వరరావు గొంతులో మార్పు గమనించా ను.

"అంటే నీది వన్ సైడ్ లవ్వన్న మాట."

అతను నా మొహం లోకి సూటిగా చూశాడు.

"నాతో బాగానే మాట్లాడుతుంది. బొక్స్ పేర్లు ఇస్తుంటుంది. నా దగ్గర పుస్తకాలు తీసుకుంటుంది.. సరదాగా ఉంటుంది."

"చాలు, నేను ప్రేమించడం లేదు. ప్రేమించ డానికి ధైర్యం చెయ్యాల్సివుంది. ధైర్యం చేసినంత మాత్రం చేత అది ప్రేమించి కాదనటం లేదు" అన్నాను.

పాపేశ్వరరావు మాట్లాడలేదు. సిగరెట్ కాలుస్తూ రోడ్డు కేసి చూస్తున్నాడు.

"కాబట్టి నళిని మనసు తెలుసుకోడానికి ప్రయత్నం చెయ్యి" అని చెప్పాను.

పాపేశ్వరరావు గ్లాసు పూర్తి చేసి నా కేసి చూశాడు. నేను చివరి సిగరెట్ పారేసి గ్లాసు అందుకున్నాను.

"ఏదో ఆలోచిస్తున్నారు. . ."

నేను అతని కేసి చూస్తూ ఉండటంతో అన్నాడు పాపేశ్వరరావు. నేను ఏదైనా ఆలోచించేటప్పుడు కళ్ళు మూసుకుని ఆలోచిస్తాను. ఆలోచించేటప్పుడు కళ్ళు తెరిచి అదే పనిగా దేనివైనా చూస్తూ ఆలోచిస్తాను. నా అలవాట్లు కొంతవరకు పాపేశ్వరరావు గమనించిన విషయాలు మళ్ళీ అడిగాడు.

"పూర్" అన్నాను కుర్చీలో కదులుతూ.

బేరర్ వచ్చి చికెన్ ఫ్రై, జీడిపప్పు ప్లేట్లు టేబుల్ పైన పెట్టి వెళ్ళాడు.

"దేన్ని గురించి?"

"నీ గురించే" అన్నాను ఏమంటాడో అని.

పాపేశ్వరరావు నవ్వాడు అన్న మాట్లాడలేదు.

మనసులో ఏదో సందర్భంలో—"నీ విషాద ఒక కథ రాస్తాను" అన్నాను అతనితో. దానికి పాపేశ్వరరావు—"అంత పని మాత్రం చేయకండి" అన్నాడు.

నేను వింతగా చూశాను.

నేను రచయిత నని తెలిసి చాలా మంది నాతో మాటలు కలపాలని, ఏదో విశేషంగా తమ గురించి కథల్లో రాయాలనేట్టు ప్రవర్తించడం నాకు తెలుసు. కొంతమంది బాహాటంగా నా విషాద కథ రాయాలని అంటుండడం నాకు అనుభవమే. కానీ పాపేశ్వరరావు ఎందుకన్నాడో నా కర్థం కాలేదు.

"ఏం? ఎందుకని?" అడిగాను.

"నా కిష్టం ఉండదు" అన్నాడు.

"ఏమిటి పేరా? పేరు మార్చి పేరుతో రాస్తాను."

"సత్య సెక్ రచయిత లన్న వాళ్ళు తమతో పరిచయం ఉన్నవాళ్ళందర్నీ ఏదో విధంగా వాళ్ళ కథల్లో వాడుకుంటారు. రకరకాల మనస్తత్వాల వాళ్ళని చదివి పెట్టుకుండా ఉపయోగించుకుంటారు. అది నాకు తెలుసు కాని మీరు మాత్రం ఆ పని చెయ్యకండి" అన్నాడు.

నేను ఆశ్చర్యంగా చూశాను. పాపేశ్వరరావ్ ఒక్కొ సారి నా ఆలోచనలకి అందకుండా పోతాడని అనిపించింది.

"నేను, నా పేరు, నా జీవితం రహస్యంగానే ఉండాలి. మనస్థితిని బయటపెట్టకండి. నేను కూడా అందరి లాగే నాకో కథ ఉన్నప్పటికీ దాచుకోవాలనే నా కోరిక. మన్నించాలి గుర్తుంచుకుంటే చాలు" అన్నాడు.

పాపేశ్వరరావు నా కర్థమయ్యాడు. మళ్ళీ ఆ విషయం గురించి నే నెప్పుడూ అతని ముందు ఎత్తలేదు.

"నీ గురించి నేను ఏ మాట వింటున్నానో తెలుసు కోవాలని లేదా?" అడిగాను.

అతను నవ్వగా నవ్వాడు.

"తొందరేముంది? మీరే చెప్తారు" అన్నాడు అతను గ్లాసులో విస్కీ తాగుతూ, చెయ్యి మధ్యలో జీడి పప్పులు అందుకుని నములుతున్నాడు.

వారం రోజుల తరవాత నళిని గురించిన ప్రస్తావన నా ముందు తెచ్చాడు పాపేశ్వరరావు

"ఈ రోజు నళిని పుట్టిన రోజు సార్" అంటూ చూపించాడు నా చేతికి కార్డు.

వింటూనే పాపేశ్వరరావు ఉత్సాహంగా కనపం

A hair darkener with a difference

Loma REGD.

darkens your hair with loving care

Loma, as it darkens your hair, cares for it, too! Not just a hair dye but an excellent hair dressing to keep your hair well-groomed with an exquisite fragrance, you'll always love. Unlike hair dyes, it's not just a colour 'coverup'. That's why, when the hair grows, LOMA does not allow grey hair to show at the roots



Loma REGD.

the World's most trusted Hair Oil-Cum-Hair Darkner

Sole Distributors & Exporters:
M.M. KHAMBHATWALA,
Ahmedabad-1. (India)

స్టాకిస్టు:
కె. ఆర్ముగ మొదలియార్ అండ్ కం,
బందరు వీధి, మద్రాసు-1.




ARMS-HC-P-18-TL

చాడు.

"ఏం ప్రెజెంట్ చేశావ్?" అనడిగాను.

ఒక అరక్షణం ఊరుకుని చెప్పాడు:

"అడిగాను ఏం కావాలని— ఏదీ వద్దు తీసుకోమని చెప్పింది" అన్నాడు.

"ఇట్లా వాళ్ళు ఏమంటారో నని భయపడి ఉంటుంది" అన్నాను.

"నేనూ అదే అనుకున్నాను" అని, తర్వాత "నన్ను వాళ్ళింటికి పిలిచింది" అన్నాడు.

"వెళ్ళావా?"

వెళ్ళానన్నట్టు తలూపి, "గులాబ్‌జాం, పకోడి పెట్టింది" అని చెప్పాడు.

"నిన్ను ఒక్కడ్నేనా— ఇంకెవరినైనా పిలిచిందా?"

"మన ఫ్రెండ్స్ అరుణ, రమణి కూడా వచ్చారు."

ఆ రాత్రి ప్రొద్దుపోయేవరకూ ఎన్నో కబుర్లు చెప్పి వెళ్ళిపోయాడు. అతను వెళ్ళిం తర్వాత చాలాసేపు అతని గురించే ఆలోచిస్తూ గడిపేశాను.

హాల్లో గడియారం అర గంట కొట్టింది.

టైం చూశాను. తొమ్మిదిన్నర అయింది.

"ఏదో చెప్పాలన్నావు ..." అన్నాను సోమేశ్వర్రావు మాట్లాడక పోవడం చూసి.

కుర్చీలో వెనక్కి వాలుతూ, "పెద్దగా ఏం లేదు" అన్నాడు సోమేశ్వర్రావు.

టేబుల్ కింద నుంచి చాచిన అతని కాళ్ళు నా షూస్ తగలడం నాకు తెలిసింది.

"ఆ పెద్ద మనిషి గురించేనా? అనడిగాను.

"ఊ"

"మళ్ళీ వచ్చాడా?"

"అవును."

నేను ఆలోచనలో పడ్డాను.

"నువ్వో సారి మా ఇన్స్టిట్యూట్‌కి రావాలి" నన్ను ఆహ్వానించాడు సోమేశ్వర్రావు.

"ఎందుకు?" అడిగాను.

"మా ఫ్రెండ్స్ కొందరు నిన్నొకసారి చూడాలంటున్నారు."

"నేను వాళ్ళకెలా తెలుసు" అన్నాను.

సోమేశ్వర్రావు [illegible] చెప్పాడు.

"ఈ వారం పత్రికలో నా కథ పడింది కదా, అందులో నాయికని మెచ్చుకుంటున్నారు. వారు నాకు తెలుసనీ, ఫ్రెండనీ చెప్పాను."

నాకు సరదాగా అనిపించింది.

"ఆడా? మగా?" అన్నాను నవ్వుతూ.

"ఎవరైతే వస్తారు నీకేం?" ఎదురు ప్రశ్నించాడు.

[illegible] అనుకున్నాను. నాకూ వెళ్ళాలనిపించింది. కానీ వా[illegible] చూడాలన్నారని, నాయిగా నేను వెంటనే పరుగెత్తి కెళితే [illegible] వెయిట్ చేసుకోవాలని అప్పటికి వెళ్ళాలనుకున్నా [illegible] "చూస్తా లే" అన్నాను.

అటు తర్వాత అతను మరో రెండు మూడుసార్లు రమ్మని పిలిచాడు. నేను తలూపి ఊరుకోడం జరిగింది.

సోమేశ్వర్రావు నాకు మరింత దగ్గరయ్యాడు.

నేను బాగా రాయగలనని, ప్రయత్నం [illegible] ఇదే అలవాటుని కొనసాగిస్తే మంచి స్థితికి రాగలనని నాకు తెలుసు. కాని నాకు తగని బద్ధకం. నాకు

తీరిగ్గా అందరు రైటర్సులా మూడ్‌ని కొని తెచ్చుకుని రాయడానికి టైముండదు. ఆలోచన మనసులోకి రావాలే గాని బస్టాండులో మంచానో, బస్‌లో నిలుచునో, పేవ్‌మెంట్ మీద నడుస్తూనో ఒక పది హేను పేజీలు ఈజీగా రాసి పడేయగలను. వాటో నవల రాయాలనే ఆలోచన కనిపెట్టి, "మీరు రాస్తానంటే చాలు—నేను మీ దగ్గరే ఉండి కావాల్సిన ఏర్పాట్లన్నీ చేస్తాను" అన్నాడు సోమేశ్వర్రావు.

నేను రచన చేయడం మొదలు పెట్టాను. ఒంటరిగా ఉంటున్నానని తోడు రావడం మొదలు పెట్టాడు. రాత్రి చాలా పొద్దుపోయే వరకూ రాస్తున్నాను.

సోమేశ్వర్రావు కారేజి తీసుకుని హోటల్‌కి వెళ్ళాడు.

అరగంట తర్వాత కారేజితో పాటుగా బ్లాక్‌నైట్ విస్కీ సీసాతో తిరిగొచ్చాడు.

"ఇది మీ కోసం" అన్నాడు.

"నీకు అలవాటుందా?" అడిగాను.

సిగ్గుపడుతూ అన్నాడు—"నాకు బాగా అలవాటు."

ఆ దెబ్బతో నాకు సోమేశ్వర్రావు మీదున్న అభిప్రాయం తారుమారైంది.

నేను అప్పుడప్పుడూ తాగుతాను. అలాగని నేనో తాగుబోతుని కాను. సరదాకి కంపెనీ కోసం పుచ్చుకోవడం నాకు అలవాటు. రచయితన్న వాడికి అన్ని అనుభవాలనీ అనుభవంలో ఉండాలన్న అభిమతం నాది. అయితే ఏ అలవాటూ శృతి మించకూడదన్న వాడిని నేను నమ్ముతాను.

శిష్యుడి మాట కాదనలేక పుచ్చుకున్నాను. అతను నాకు సరైన కంపెనీ ఇస్తున్నాడు. నా మంచి ఏమీ ఆశించకుండా నిస్వార్థంగా సేవచేసే అతన్ని అభిమానించకుండా ఎలా ఉండను?

"నళినితో మాట్లాడాను" అన్నాడో రోజు నాతో సోమేశ్వర్రావు.

"రోజూ మాట్లాడుతూ ఉన్నావుగా?" అన్నాను.

"అది కాదు ..." నసిగాడు.

"మరేమిటి?"

"నా మీద తన అభిప్రాయం చెప్పమన్నాను."

"ఏ మంది?" అడిగాను.

నాలో ఆసక్తి పెరిగింది.

"నవ్వింది. నవ్వి ఎందుకంది."

"నువ్వంటే నాకిష్టం. నే నిన్ను ప్రేమిస్తున్నాను అన్నాను" అన్నాడు సోమేశ్వర్రావు.

వింటున్నా నేను. "ఊ" అన్నాను తర్వాత చెప్పమన్నట్టు.

"సమాధానం చెప్పకుండా మళ్ళీ నవ్వింది. నేను నిన్ను పెళ్ళిచేసుకుంటా నన్నాను."

"ఏ మంది?"


"మా వాళ్ళు ఒప్పుకోరు అంది."

"నువ్వే మన్నావ్?"

"ముందు నీ సంగతి చెప్పమన్నాను."

"అంటే?"

"సిగ్గుపడింది. గోళ్ళతేసి చూసుకుంటూ నిలబడి పోయింది. ఆ తర్వాత ఆలోచించి చెబుతానని వెళ్ళి పోయింది."




చెప్పడం ఆపాడు సోమేశ్వర్రావు. నేను బలంగా గాలి పీల్చి వదిలాను. సాధ్యమైనంత త్వరగా ఈ విషయం తేల్చుకోవడం మంచిదనిపించింది. ఆ మాటే చెప్పాను అతనో.

ఈ సంఘటన తర్వాత దాదాపు నెల రోజులు గడిచినై.

ఆ రాత్రి చాలా ఆలస్యంగా వచ్చాడు సోమేశ్వర్రావు.

"ఎక్కడికి పోయావ్?" అడిగాను.

అతని మొహం వాడిపోయి ఉంది దిగులుగా కనిపించాడు. సిగరెట్ పైన సిగరెట్ కాలుస్తున్నాడు. ఏదో గొడవలో పడిపోయాడని తెలుసుకున్నాను. నాకు జాలి కలిగింది. ఒక మంచి మనిషి బాధపడుతుంటే చూసి ఎలా పూరుకోగలను?

వెళ్ళి మంచం పైన అతని పక్కగా కూర్చున్నాను. విస్కీ వాసన గుప్పున కొట్టింది.

అతని వీపుపైన తడుతూ, "ఏమైంది, చెప్పు" అన్నాను.

అతనేదోలా నవ్వాడు. అతని మొహంలో ఎప్పుడూ ఉండే చిరునవ్వు స్థానంలో విషాదం చోటుచేసుకుంది.

"ప్రస్తుతం నన్నేమీ అడిగినా చెప్పలేను, దయచేసి నన్నొదిలి పెట్టి మీ పనితో మీరుండండి. నా మూలంగా టైం పాడుచెయ్యకండి" అన్నాడు.

పెళ్ళికాని కుర్రాడిని చిరాకు పరిచేది, బాధ పెట్టేది ప్రేమ ఒక్కటే అని నే నమ్ముతాను. సోమేశ్వర్రావు నళినిని ప్రేమించిన సంగతి నాకు తెలుసు. బహుశ ఆ విషయంలో మిస్ ఫైర్ అయి ఉంటుందని గ్రహించాను. అందుకే సోమేశ్వర్రావుని మరి ప్రశ్నించలేదు.

టైం చూశాను పదకొండయింది.

సోమేశ్వర్రావు నిద్రావస్థలో ఉన్నట్టున్నాడు. కళ్ళార్పకుండా నన్ను చూస్తున్నాడు.

నేను మంచంమీంచి లేచి టేబిల్ పైన నా చేతులు ఆనించి "ఒక పని చెయ్" అన్నాను.

ఏమిటన్నట్టు చూశాడు నా కేసి.

"ఒప్పేసుకో."

సోమేశ్వర్రావు కుర్చీలో సర్దుకు కూర్చున్నాడు.

"నో, పీల్లేదు" అన్నాడు.

"ఏం? ఎందుకని?" అడిగా నేను.

"ఎందుకన్న మీకెలా తెలుసు."

నిజమే. కానీ చూస్తూ చూస్తూ బంగారం లాంటి భవిష్యత్తుని పాడుచేసుకుంటూ బాధపడుతున్న అతన్ని చూస్తూ ఎలా పూరుకోను?

ఆ మర్నాడు కూడా అతని స్థితిలో మార్పు లేకపోవడంతో సోమేశ్వర్రావుని అడిగాను.

"నళిని గురించేనా?" అని.

అవునన్నట్లు మెల్లిగా తలూపాడు.

"ఏం జరిగింది?"

అతను సమాధానం చెప్పకుండా కిటికీలోంచి బయటికి చూస్తూ కూర్చున్నాడు.

"నళినికి నువ్వంటే ఇష్టం లేదా?" అడిగాను.

అతను తలతిప్పి నా కేసి ఏదోలా చూశాడు.

అప్పుడతని కళ్ళల్లో నిండిన నీటి పొరగుండా వెనక ఉన్న ఎర్రజీరని చూశాను.

"నళిని వెళ్ళిపోయింది." చెప్పాడు తలవంచుకుని.

నేను ఆశ్చర్యపోలేదు కానీ బాధ పడ్డాను. ఒక క్షణం తర్వాత "ఎక్కడికి?" అన్నాను.

"వాళ్ళ వూరెళ్ళిపోయింది."

ఎన్ని రోజులైంది?"

"వారం రోజులు" చెప్పాడు.

"వెళ్ళి ప్రయత్నించు."

అన్నానే గానీ అదెలా సాధ్యమో నాకే తోచలేదు.

"లాభం లేదు" అన్నాడు.

ఎన్ని ప్రయత్నాలు చేసి ఎన్నిసార్లు ఆలోచించి. ఆ మాటన్నాడో నా కైతే తెలీదు గానీ అలా అని పూరుకున్నందుకు మాత్రం నాకు సంతోషం కలిగింది. నళినిని మర్చిపోతా డనుకున్నాను. కానీ అలా జరగలేదు. నళిని వూళ్ళో లేని ప్రభావం అతనిపై బాగా పడింది. ఫలితంగా అతన్లో నా కిష్టం లేని అలవాట్లు మరింతగా విజృంభించినై. తప్పు డతను రోజూ

బార్‌లో కూర్చుంటున్నాడు. అప్పుడప్పుడు నేనతనికి కంపెనీ ఇవ్వడం అలవాటై పోయింది.

ఎన్నో మంచి లక్షణాలున్న అతన్లో ఎక్కడో ఏదో లోపం ఉంది. దాన్ని తను కప్పిపెట్టలేక పోతు న్నాడు. ఈ నిజాన్ని ఒప్పుకోనూ లేకపోతున్నాడు.

అతని ధ్యాస మళ్ళించడానికి చాలా ప్రయత్నాలు చేశాను. లాభం లేకపోయింది. మామూలుగా ఎన్ని చోట్లా బాగానే ప్రవర్తించినా, పెళ్ళి, ప్రేమ లాంటి విషయాలు వచ్చినప్పుడు మాత్రం అతన్లో తిక్క రేగి పోతోంది. అది కని పెట్టి పెళ్ళిమీద కక్ష ఎందుకో ఏదో ఉన్నాడనే నా ఆలోచనని పూర్తిగా పెట్టేశాను.

అంతే ఈ ఆలోచనలని తిరిగి సోమేశ్వరరావులో పరంధామయ్య లేపడంతో విషయం మళ్ళీ మొదటి కొచ్చింది. ఆలోచించినా నాకూ అది మంచిదని పించింది. అందుకే సోమేశ్వరరావుని పెళ్ళి చేసుక మని చెప్పాను.

పరంధామయ్య ఏమిటో, ఎలా ఉంటాడో నేను చూడలేదు కాని సోమేశ్వరరావు చెప్పగా విన్నాను.

నాలుగు రోజుల క్రితం పరంధామయ్య సోమేశ్వరరావుని వెతుక్కుంటూ అతని ఆఫీసుకి వచ్చాడు. పరంధామయ్యకి ఆస్తి పాస్తులు ఏ మాత్రం లేవు. చాలా పేదవాడని చెప్పాలి. ఆయనకి పెళ్ళికాని కూతురుంది. ఆ కూతుర్ని సోమేశ్వరరావు కిచ్చి చెయ్యాలన్న తలంపుని వెలిబుచ్చాడాయన. అంతా విని సోమేశ్వరరావు నవ్వాడు. నవ్వి, "నా కిప్పు డప్పుడే పెళ్ళి చేసుకోవాలని లేదు" అని చెప్పేశాడు.

పరంధామయ్య వినలేదు. విన్నా పట్టించుకో లేదు. రోజూ ఆఫీసుకొచ్చి సోమేశ్వరరావుని మాటలతో తింటున్నాడు. ఇవన్నీ అతను నాకు చెప్పాడు.

పక్క టేబిల్ దగ్గర వాళ్ళు గట్టిగట్టిగా అరవడం మొదలు పెట్టారు. బేరర్ వాళ్ళ దగ్గరకే వెళ్ళాడు.

"మరి ఏం చెయ్య దలచుకున్నావ్?" అడి గాను.

"మీరు నా కో సాయం చెయ్యాలి" అన్నాడు సోమేశ్వరరావు.

అతని మాటలు స్పష్టంగా ఉన్నాయి. అయినా ఆలోచిస్తున్నట్లున్నాడు.

"ఏమిటది?" అన్నాను.

"రేపు నాతోపాటు మా ఆఫీసుకు రండి"

"ఎందుకు?"

"చెప్తాను, వస్తారా?" అడిగాడు.

నేను ఆలోచించి — "సరే" అన్నాను.

"ఇప్పటి కింకా చెప్పేందుకేమీ లేదు" అని లేచాడు సోమేశ్వరరావు. లేస్తూనే తూలాడు. నేను బిల్లు చెల్లించి అతని రెక్క పుచ్చుకుని బార్ బయటికి నడిపించుకొచ్చాను.

బయటికి వచ్చాక — "ఎక్కడికి?" అన్నాను.

"ఇంటికి" అన్నాడు. మనిషి మరీ తూలు తున్నాడు.

"తోడు రానా?" అడిగాను.

"అక్కర్లేదు, వెళ్ళగలను" అంటూ ముందుకి నడిచాడు.

అతను సందు మలుపు తిరిగే వరకూ ఆగి చూశాను. తర్వాత సిగరెట్టు వెలిగించుకుని నడక సాగించాను. బాలాజీ భవన్ దాటి పంజగుట్ట వరకూ నడిచి రూంకి చేరుకున్నాను.

* * *

నేను సోమేశ్వరరావుతోపాటు బంజారా హిల్స్ రోడ్డులో ఉన్న అతని ఆఫీసుకు వెళ్ళాను.

పరంధామయ్యని నేను చూడకపోయినా వర్ణన విని ఉండడం చేత వెంటనే గుర్తుపట్టగలిగాను. నన్ను తన ఆప్త మిత్రుడిగా పరంధామయ్యకి పరిచయం చేశాడు సోమేశ్వరరావు. పరంధామయ్య నా కేసి సాలోచనగా చూసి, "మీరైనా నచ్చ చెప్పండి" అన్నాడు.

"ఇదీ వరస' అన్నట్టు నా కేసి చూశాడు సోమేశ్వరరావు.

నేను చిన్నగా నవ్వి, "ఈ విషయం మీరు పెద్ద వాళ్ళతో మాట్లాడితే బాగుంటుంది" అన్నాను.

సోమేశ్వరరావు నాకేసి చురుగ్గా చూశాడు.

"అది నిజమే. కాని మా అబ్బాయి అభి ప్రాయం కనుక్కోవాలిగా" అన్నాడు పరంధామయ్య.

"నా అభిప్రాయం మీ కిది వరకే చెప్పాను."

నాతో చెప్పించి ప్రయోజనం లేనట్టు మాట్లా డాడు సోమేశ్వరరావు.

నేను పరంధామయ్యని చూస్తూ అతని స్థితి గతుల్ని, పిల్ల అంద చందాల్ని గుర్చి అంచనా వెయ్య సాగాను.

"చూడు బాబూ! నేను కట్నం ఇవ్వలేని మాట నిజమే. కాని పిల్ల అందానికి ఏ మాత్రం లోటు లేదు. ఒకసారి చూశావంటే ఆ విషయం నువ్వే ఒప్పు కుంటావు. నేను పెద్ద వాణ్ణయిపోయాను. ఆ పిల్ల పెళ్ళి కాస్తా అయిందనిపిస్తే నాకు నిశ్చింత. ఈ రోజుల్లో పెళ్ళి కొడుకుల్ని వెదకడం ఎంత కష్టమో నీకు నేను చెప్పక్కర్లేదు. నీకూ తోడబుట్టిన వాళ్ళుండే ఉంటారు. చూస్తూ చూస్తూ దారిన పోయే వాడికి ఎవడికో కట్టి దాని గొంతు కొయ్య లేను కదా."

"అందుకని నాకు కట్ట దలిచారా?" చిరాకు పడ్డాడు సోమేశ్వరరావు.

"అంత మాటనకు. చదువుకున్నావు. ఉద్యోగం చేస్తున్నావు. బుద్ధిమంతుడివి. అర్థం చేసుకుంటా వనుకున్నాను. అదీకాక దూరమే అయినా మనకి బంధుత్వం కూడా ఉంది. కాబట్టి" ప్రాధేయ పడుతున్నట్టుగా అన్నాడు పరంధామయ్య.

సోమేశ్వరరావు మాట్లాడలేదు. కాని విసుగ్గా మొహం పెట్టుకుని కూర్చున్నాడు.

"మరి ఇప్పుడు ఇష్టం లేకపోతే చెప్పు, కొంత కాలం ఆగుతాను. ముందు 'సరే' అను. చాలు."

సోమేశ్వరరావు తలెత్తాడు.

ఏం చెప్తాడోనని ఎదురు చూస్తున్నాను.

"చూడండి పరంధామయ్యగారూ! మీకు తెలుసో, లేదో కాని నేను మీరనుకుంటున్నంత మంచి వాణ్ణి కాదండీ" అన్నాడు.

ఆ చెప్పిన తీరుకి ఇతనిలో ఉన్నట్టుండి ఇంత సౌమ్యం ఎలా వచ్చిందో అని ఆశ్చర్యపోయాను.

పరంధామయ్య ముసి ముసిగా నవ్వి "నీ మంచి తనం నాకు బాగా తెలుసయ్యా" అన్నాడు.

సోమేశ్వరరావు చిరాగ్గా చూశాడు.

"ఏం తెలుసు మీకు నా గురించి? నేను సిగరెట్లు కాలుస్తాను. అది మీకు తెలుసా?" అన్నాడు.


పరంధామయ్య పెళ్ళున నవ్వాడు.

"ఓరి వెర్రివాడా! ఆ మాత్రానికే. ఈ రోజుల్లో సిగరెట్టు కాల్చని వాడెవడో నాకు చూపించు. అదీ ఒక చెడు అలవాటని ఎవడంటాడో నా ముందుకు రమ్మను."

"నాకు విస్కీ తాగే అలవాటుందనికూడా మీకు తెలుసా?"

ఈ సారి పరంధామయ్య నవ్వలేదు. నిజమా అన్నట్టు నా కేసి చూశాడు.

"కావాలంటే అది నిజమో, కాదో నాకు కంపెనీ ఇచ్చే ఈయన్ని అడగండి." అని నా కేసి చేత్తో



FREE ! ! ! **ముత్యాల సరాలు** ఉచితం!!

# అద్భుతాలు

కేవలం స్పర్శ మాత్రమునే ఎటువంటి ఘోర వ్యాధులైన బాగుపరచగలమని అనేకులు బయలుదేరుతున్నారు. సాధారణ మానవుడు అద్భుతాలకు ఆకర్షింపబడినట్లు దైవ బోధలకు ఆకర్షింపబడరు. ఈ కారణము చేతనే క్రైస్తవుల్లో అనేకులు తాము ప్రార్థించుట వలన బాగుపడిన వ్యాధిగ్రస్తుల ఫోటోలన్నీ సేకరించి వారు వెళ్ళిన స్థలములలో వాటిని ప్రదర్శిస్తుంటారు. దేవుడనుగ్రహించిన ఆత్మీయ వరములు తోటి మానవుల మేలు కొరకేగాని ప్రదర్శనానికి కాదు.

క్రీస్తు ప్రభు ఈ లోకములో నుండగ ఎవరూ ఆయన గూర్చి ప్రకటింపక పోయినను వేలాది మంది కాలినడకతోనే ఆయనను వెంబడించేవారు. ఆయన ఉన్నచోట అద్భుతాల కేమీ కొదువ వుండేదికాదు. ఆయనను విశ్వాసముతో తాకిన వారంతా తమ వ్యాధుల నుండి విముక్తి చెందేవారు. దీర్ఘరోగులు స్వస్థత నొందారు. ఇంకా ఆయన మాటమాత్రం చేత దయ్యములను వెళ్ళగొట్టాడు. ప్రకృతిని, సముద్రపు తుఫానును శాంత పరచాడు. ఐదు రొట్టెలతో ఐదువేల మందిని సంతృప్తి పరచాడు. అయితే క్రీస్తు ప్రభు యేది చేసినను తన చుట్టూ ఉన్న ప్రజల అక్కరలను గుర్తించి వారి అవసరాలను తీర్చుటకోసం చేసినవేగాని పేరు ప్రతిష్టల కోసంగాని, సమాజములో గుర్తింపు కోసంగాని, స్వార్థం కోసంగాని వాటిని చేయలేదు. ముందుగా ప్రకటనలు లేవు. బహిరంగ సభలు లేవు. కేవలం ఆయన వీధులలో నడిచి పోతున్న ఆతని దైవత్వాన్ని, పరిశుద్ధతను గుర్తించిన అపవిత్రాత్మలు ఆయనను "దేవుని కుమారుడు" అని సంబోధించెను.

క్రీస్తు శిష్యులలో కూడ కొంతమంది అవసరం కలిగినప్పుడు వ్యాధిగ్రస్తులను బాగు పరచారు. మరణించిన వారిని బ్రతికించారు. దయ్యములను వెళ్ళగొట్టారు. వారు ఏ కార్యం చేసినా అది దైవ మహిమ కోసం, సాటి మానవుల బాధ విముక్తి కోసం, చేసినవి గాని, తమ ఆత్మీయ శక్తి యొక్క ప్రదర్శన కోసం గాని, స్వలాభం కోసంగాని, ధనార్జన కోసం గానిచేసినవి కావు.

రాజైన హేరోదు కూడా క్రీస్తు ప్రభు ఏదైన ఒక సూచక క్రియ చేయగ చూడగోరి, ఆయన కోసం నిరీక్షించి ఆయనను ప్రశ్నించెనుగాని క్రీస్తు ఆయన ప్రశ్నలకు జవాబు కూడ యియ్యలేదు.

సూచక క్రియలు, అద్భుత క్రియలు దైవత్వమునకు నిదర్శనం కాదు. ఆత్మఫలములైన ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘ శాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వీకము, ఆశా నిగ్రహము లేని అద్భుత క్రియల వలన కీడే ఎక్కువగా వాటిల్లగలదు ఎందుకనగా, భూతవైద్యులు, మాంత్రికులు సోదెగాళ్ళు కూడ అనేకమైన అద్భుతాలను చెయ్యగలరు. నిజమైన జ్ఞాని సత్యాన్వేషి, మిథ్యాద్వేషి, "నేనే సత్యము" అని పలికిన క్రీస్తును గూర్చి తెలుసుకొన్నారా?

-చదలవాడ చంద్రమతీదేవి

ఉచితం ఉచితం ఉచితం

మీ యింట్లో కూర్చుని బైబిల్ పరిశోధన మీద చక్కటి సర్టిఫికేట్ పొందాలన్నా బైబిల్‌కు సంబంధించిన అందమైన విలువగల పుస్తకాలు కావాలన్నా ఒక కార్డుపై మీ అడ్రసు స్పష్టంగా వ్రాయండి.

పోస్టు ఖర్చులు కూడా మావే.

ఇదీ అడ్రసు:
**ఎస్. జాన్ డేవిడ్**
పోస్టుబాక్సు నెం. 12
**చిలకలూరిపేట**
గుంటూరు జిల్లా ఆం. ప్ర.
**A.M.G.**

Gospel Message Inserted by A.M.G.

చూపిస్తూ కాస్త గట్టిగానే అన్నాడు సోమేశ్వర్రావు.

పరంధామయ్య ఒక క్షణం ఆగి "ఫరవాలేదయ్యా, తాగిన వాడు చెడిపోయిన వాడని నే ననను. మొదట్లో సరదా కొద్దీ అలవాటు పడి ఉంటావ్, ఆ తర్వాత నెమ్మదిగా అదే పోతుంది. చదువుకున్న వాడివి నీకు తెలీదా?" అన్నాడు.

పరంధామయ్య అలా అనగలడని వూహించని సోమేశ్వర్రావు బెదిరినట్టుగా నా వంక చూశాడు

"పక్కపొడి, కిళ్ళీలు, సిగరెట్లు, తాగుడు, ఒకటే కాదు, నాకు ఇంత కన్నా విపరీతమైన అలవాట్లున్నాయి అవి ఏమిటో మీతో వివరంగా చెప్పడం నా కిష్టం లేదు మీరే వూహించుకోండి. ఇప్పుడు చెప్పండి ఇన్ని భయంకరమైన అలవాట్లున్న నన్ను బుద్ధిమంతుడని ఒప్పుకుంటారా? నన్ను అల్లుడిగా చేసుకోవడానికి ఇష్టపడతారా? ఒక వేళ చేసుకున్నా మీ కూతురు సుఖ పడుతుందనీ, సుఖపడ గలదనీ మీరు అనుకుంటారా"

ఆవేశంగా గబగబా ఆపేసి గాలి పీల్చుకో సాగాడు సోమేశ్వర్రావు.

నేను కంగారు పడ్డాను. ఇతనికి మతి పోలేదు కదా అనిపించింది. మధ్యలో వారిస్తున్నట్టు సైగ చేసినా అతను నన్ను పట్టించు కోలేదు.

నేను పరంధామయ్య కేసి చూశాను.

పై పంచెతో మొహానికి పట్టిన చెమటని తుడుచుకుంటున్నాడు.

ఆ తరవాత ఆలోచిస్తున్నట్టు మౌనంగా బయటికి చూస్తూ కూర్చున్నాడు.

సోమేశ్వర్రావు అన్నాడు.

"వెళ్ళండి. వెళ్ళి సావకాశంగా ఆలోచించుకుని అప్పటికి మీ కూతురికి నే తగిన వాడిని అనుకుంటే రేపు రండి. అప్పుడు నా అభిప్రాయాన్ని చెబుతాను.

చూస్తుంటే నా కిదేదో మిస్టరీలా కనిపించింది. నేను కల్పించుకోకుండా పరంధామయ్య చెప్పే సమాధానం కోసం ఎదురు చూడసాగాను.

పది నిమిషాల అనంతరం పరంధామయ్య కుర్చీ లోంచి లేచాడు. నా కేసి ఒకసారి చూసి తిరిగి సోమేశ్వర్రావుతో "వస్తా"ను' అని చెప్పి నెమ్మదిగా నడుస్తూ వెళ్ళిపోయాడు.

"పీడ వదిలింది. ఇహ మళ్ళీ తిరిగి రాడు' సోమేశ్వర్రావు ఆనందంగా అన్నాడు.

"ఏమిటిదంతా?" అన్నాను ఆశ్చర్యంగా. సోమేశ్వర్రావు నవ్వాడు.

"ఇంకా అర్థం కాలేదా సార్" అన్నాడు

అప్పుడిక ఆ విషయాన్ని గురించి సాగదీయడం మంచిది కాదనిపించింది. లేచి వచ్చేశాను.

ఆ రోజంతా నేను పరంధామయ్య గురించి, పెళ్ళి చెయ్యాలనుకుంటున్న ఆయన కూతురి గురించి, నాకు తెలిసిన సోమేశ్వర్రావు గురించీ, అతన్ని వదిలేసి వెళ్ళిపోయిన పళని గురించి, సోమేశ్వర్రావు భవిష్యత్తు గురించీ బాగా ఆలోచించాను.

ఏదో విధంగా సోమేశ్వర్రావు బాగా దెబ్బ తిన్నాడు. ఈ పరిస్థితిలో అతన్ని ఒంటరిగా వదిలెయ్యడం మంచిది కాదు.

పరంధామయ్య తలొంచుకుని జీగురుగా ఆపేసు

మంచి పెళ్ళి సంబంధం గుర్తు కొచ్చింది. నిస్సహాయ స్థితిలో ఉన్న ఒక ఆడపిల్ల తండ్రిని బాధ పెట్టడం భావ్యం కాదనిపించింది. అందుకే ఆ రాత్రి సోమేశ్వర్రావుతో.

"ఒప్పుకో" అని చెప్పాను.

సోమేశ్వర్రావు నాకేసి వింతగా చూశాడు.

"మీరు ఒప్పుకో గలనే అనుకుంటున్నారా?" అడిగాడు.

అందుకు కారణాలు వెదకడం సాధ్యపడక పోయినా, పెళ్ళికి ఒప్పుకున్నందు వల్ల కలిగే ప్రయోజనాలు గురించి అతనికి వివరంగా తెలియచెప్పాను.

అంతా విని.

"నా గురించి మీకు బాగా తెలుసు. మీ కంటే నా మంచి కోరే వాళ్ళెవ రున్నారు?" అన్నాడు.

నాకు సంతోషం కలిగింది.

"కానీ నేను మాటకి ఆ మనిషి బెదిరి పారిపోవచ్చు. మళ్ళీ ఆఫీసుకి వస్తాడనుకోను" అన్నాడు సోమేశ్వరరావు

"అవన్నీ నాకు వదిలెయ్. రేపు సాయంత్రం నేనే పరంధామయ్య దగ్గిరికి వెళ్ళి విషయం చెబుతాను" అన్నాను. పరంధామయ్య వివరాలు ఇంటి అడ్రసు నేను ముందే తెలుసుకోవడం వల్ల ఆ మాటలనగలిగాను.

దేనికి ఎలాగయితేనేం సోమేశ్వర్రావు "సరే" అన్నాడు.

సోమేశ్వర్రావు వంటి మంచి మిత్రుడి పెళ్ళికి పెద్దని కాబోతున్నందుకు నాకు ఆనందం కలిగింది. సోమేశ్వర్రావుని ఇంత తేలిగ్గా ఒప్పించ గలనని అనుకోలేదు. అతనికి నా పైన ఎంత అభిమానమో తెలుసుకుంటే నాలో గర్వం తలెత్తింది.

చాలా రోజుల తరవాత ఆ రాత్రి మామూలుగా ఇంటికి తిరిగి వెళ్ళాడు సోమేశ్వర్రావు.

మరునాడు సాయంత్రం పరంధామయ్య ఇంటికి బయలుదేరబోతుండగా సోమేశ్వర్రావు నా గది కొచ్చాడు. మనిషి ఎప్పటిలా హుషారుగా కనిపించాడు.

"ఏమిటి విశేషం?" తెలిసీ అడిగాను.

"ముందు బయటికి పదండి సార్ చెబుతాను" అన్నాడు.

సర్కిల్ దగ్గర ఆటో ఎక్కిన తరవాత

"ఎక్కడికి?" అడిగాను సోమేశ్వర్రావుని.

"శ్యామ్‌లో మంచి హిందీ పిక్చ రుంది" అన్నాడు

నాకు సోమేశ్వర్రావు ఆనందానికి అడ్డు చెప్పాలని పించలేదు. మౌనంగా ఇద్దరం సినిమా చూశాం.

తొమ్మిదిన్నరకి సినిమా నుంచి తిరిగి వస్తుంటే ఆటోని అశోకా బార్ ఎదురుగా ఆపించి దిగమన్నాడు నన్ను.

"ఏమిటి?" అన్నాను అర్థంకాక.

"ఇవాళ మీరు కాదన కూడదు" అంటూనే నా చెయ్యి పుచ్చుకుని బార్ లోకి దాదాపు లాక్కెళ్ళాడు.

విస్కీ బాటిల్ ఓపెన్ చేసి రెండు గ్లాసుల్లో పోశాడు.

నేను సోమేశ్వర్రావు చర్యల్ని గమనిస్తూ కూర్చున్నాను. ఒక రౌండ్ పూర్తయ్యాక

"చెప్పు" అన్నాను.

"ఈ రోజు నాకు చాలా ఆనందంగా ఉంది."

"కారణం?"

గ్లాసులో విస్కీని ఎత్తి గొంతులో పోసుకుని ఒక అర క్షణం ఆగి గొంతు సర్దుకుంటూ.

"మధ్యాహ్నం పరంధామయ్య ఆఫీసుకొచ్చాడు" అన్నాడు సోమేశ్వర్రావు.

నేను కొద్దిగా ఆశ్చర్యపోతూనే

"మళ్ళీనా?" అన్నాను. ఏం చెప్పాలన్నా పరంధామయ్య నిజంగానే మళ్ళీ సోమేశ్వర్రావు మొహం చూడ దలుచుకున్నాను. నాకు పని తగ్గించినందుకు మనసులోనే పరంధామయ్యకి కృతజ్ఞత తెలుపుకున్నాను.

"అవును" అన్నాడు సోమేశ్వర్రావు చిరునవ్వు నవ్వుతూ.

"ఏమన్నాడు?" ఆత్రాన్ని అణుచుకోలేక బయట పడ్డాననిపించింది అడిగేసిన తరవాత.

"పరంధామయ్య మాటల్లో చెప్పాలంటే ఇలా అన్నాడు బాబూ, నేను బాగా ఆలోచించాను. నీకున్న అలవాట్లు ఏమంత ప్రమాదకరమైనవి కావు. ఇవన్నీ నీకు అలవాటు పడడానికి కారణం నీకు పెళ్ళి కాకపోవడం. పెళ్ళయి పెళ్ళాం వచ్చాక ఎవరైనా కాస్త ఈ అలవాట్లన్నీ మెల్లిమెల్లిగా వదిలి పోతాయి. నిన్ను నా అల్లుడిగా చేసుకోవడం నా కిష్టమే. నా కూతురు నిన్ను చేసుకోడానికి ఒప్పుకోలేదు. 'ఆ సంబంధం నా మంచిది' అన్నాడు" అని ముగించాడు సోమేశ్వర్రావు.

నేను విన్నాను.

సోమేశ్వర్రావుకి తన కూతుర్ని కట్టబెట్టాలనుకుంటున్న పరంధామయ్య మనో ధైర్యాన్ని అంచనా కట్ట ప్రయత్నిస్తున్నాను.

"అదీ సంగతి" అన్నాడు సోమేశ్వర్రావు నా ఆలోచనల్ని అరికట్టడానికన్నట్టుగా.

నేను గ్లాసు టేబుల్ పైన పెట్టి "నువ్వే మన్నావ్?" అన్నాను.

సోమేశ్వర్రావు జీడిపప్పు, పకోడీలు నములుతూ, అన్నాడు "ఆగండి సార్, నా కున్న దురలవాట్లన్నీ ఆ పరంధామయ్యకి దాచుకోకుండా చెప్పాను. ఆలోచించుకోవడానికి ఒక రోజు గడువిచ్చి, మరీ ఒక సారి ఆలోచించుకోమని చెప్పాను. ఇంత వివరంగా ఎవరు చెబుతారు చెప్పండి? అన్నీ విని, నా గురించి అంతా తెలిసీ తన కూతుర్ని పెళ్ళి చెయ్యడానికి సిద్ధపడి నా దగ్గిర కొచ్చాడంటే, ఆ పిల్ల కారెక్టర్ మంచిదే అని నే నెలా నమ్మను? కంటికి కనపడే మచ్చ లేని లేకుంటున్నాడు కాబట్టి కనపడని మచ్చ ఏదో ఉండి ఉండాలి. శీలం ఉన్న ఏ ఆడపిల్లనీ, ఎంత దరిద్రుడైనా సరే, నా లాంటి వాడికి ఇచ్చి చెయ్యాలని ఏ తండ్రీ కోరుకోడు. శీలం లేని పిల్ల నా కొద్దు. అందుకే నేను ఈ పెళ్ళికి ఒప్పుకోవడం లేదని చెప్పేశాను".

"వ్హాట్?" నే నదిరి పడ్డాను.

"అవున్సార్, అందుకే నాకు సంతోషంగా ఉంది. తిరిగి నా పాత జీవితాన్ని ఎప్పటిలా కొనసాగించ వచ్చు" అంటూ విస్కీ బాటిల్ ఎత్తి సోమేశ్వర్రావు గడగడ తాగేస్తుంటే నేను చూస్తూ కూర్చున్నాను. ★

కావలెను

తీరిక సమయంలో శక్తి సూటింగులు, షర్టింగులు మరియు చీరెల అమ్మకమును పెంపొందింప జేసి జీతం లేక కమిషను మీద నెలకు రు. 700/- లు గడించు కొనుటకు ఏజంట్లు కావలెను. ఉచిత లిటరేచరుకు, శాంపిళ్ళకు వ్రాయండి.

SHAKTI TEXTILES AGENCIES (AF)
Post Box No. 1138
Delhi-110006.




ఎలాంటి అజీర్ణమైనా మంత్రించినట్లే నయమవుతుంది

హ్యూలెట్స్ మిక్స్చర్

వీరు బేబీ / బాబు కావాలా



ఆపరేషన్ ఇతర వైద్య చికిత్సలచే నిరాశ చెందిన సోదరీమణులు అనేకులు మా సలహా వలన సంతానవతులయి ఇచ్చిన కృతజ్ఞతా పత్రములు కలవు. స్త్రీ, పురుష వంధ్యాదోష నివారణ నిపుణులు. ఉచిత వివరములకు

శ్రీ నాగార్జున మూలిక కుటీరం
రైల్వే స్టేషన్ వద్ద, రామాలయం వీధి.
తెనాలి - 2.